సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 6 మార్చి 2025 పేజీలు 8

## సంపద, ఆదాయంపై దృష్టి సారించాలి: అసెంబ్లీలో వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా సంపద సృష్టికి ఆదాయంపై దృష్టికి సూర్యలంక అభివృద్ధికి నిధులు వ్యవస్థాపక వ్యూహాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో బుధవారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు ప్రస్తావించారు. బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తే రాష్ట్రానికి ఆదాయ వనరుగా నిలుస్తుందని బీచ్ అభివృద్ధిపై దృష్టి సారించాలని అసెంబ్లీలో లేవనెత్తారు. సర్వీస్ సెక్టార్, ఖర్చు పెట్టడం, సంక్షేమం ఇవన్నీ ఒక ఎత్తయితే రాష్ట్రానికి డబ్బులు సంపాదించే సెక్టార్లు ఇండస్ట్రీస్ ఏ కాకుండా ఐటీ సెక్టార్, టూరిజం కూడా ఒక ప్రత్యేకమైన స్థానం, ఆక్వా కల్చర్ కూడా ఉందని అందరికీ తెలిసిందే అన్నారు. బీచ్, రివర్, టెంపుల్ టూరిజం ఉంది అలాగే హిస్టారికల్ టూరిజం కూడా ఉందని వివరించారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి టూరిజం ఎంతగానో దోహదపడుతుందన్నారు. హైదరాబాద్, విజయవాడ, క్యాపిటల్‌కి 80 కిలోమీటర్ల దగ్గర్లో ఉన్న క్లీన్ అండ్ శాండీ బీచ్ అన్నారు. బాపట్ల నుంచి బ్యాక్ వాటర్ రివర్ మ్యాన్ గ్రూ ట్రీ ద్వారా నిజాంపట్నం దాకా కాలవలున్నాయని చెప్పారు.

# 8న సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

**మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

**శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**సభాస్థలి, ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 8న మార్కాపురానికి రానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి మార్కాపురంలోని ఎస్వికెపి కళాశాలలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ రాష్ట్రస్థాయి సభ మార్కాపురంలో జరుగుతున్నందున, సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూ.చా తప్పకుండా పాటిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని





అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి, జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమం జరుగుచున్నందున ఇతర జిల్లాల నుంచి మహిళా అచీవర్స్, వివిధ శాఖల హెచ్‌ఓడిలు వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి సందర్శించు స్టాల్స్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి రాయవరం వద్ద, ఎస్వికెపి కళాశాల, మార్కెట్ యార్డు, సౌజన్య కన్వెన్షన్ హాల్, తర్లుపాడు రోడ్డు సాయి బాలాజీ స్కూల్ వద్ద, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బోడపాడు వద్ద తదితర ప్రదేశాల్లో పర్యటించి బహిరంగ సభ, హెలీప్యాడ్ కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మిప్రసన్న, జడ్పీ సీఈవో చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 11 సీట్లొచ్చిన జగన్ సిగ్గుపడాలి

- ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని రాష్ట్ర ప్రజలు
- పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి నీకెక్కడిది
- భవిష్యత్తులో తిరుగులేని రాజకీయ శక్తిగా జనసేన పార్టీ
- 14న పిఠాపురంలో పార్టీ ఆవిర్భావ సభకు జనసైనికులు తరలిరావాలి
- మీడియాతో జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కంది రవిశంకర్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోకుండా చేసినా జగన్‌రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ విమర్శించారు. జిల్లా నాయకులు, రవి శంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్‌తో కలిసి రవిప్రియ మాల్ సమావేశ మందిరంలో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒంగోలులోని రవిప్రియ మాల్ ఆవరణలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ కార్పొరేటర్‌కి ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అని వ్యాఖ్యానించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2024 ఎన్నికలకు ముందు వై నాట్ 175 అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. 10 శాతం సీట్లు కూడా రాని వైసీపీకి ప్రతిపక్ష హోదా కావాలని జగన్ అడుక్కోవడం విడ్డూరంగా ఉందన్నారు.




2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 23 సీట్లు గెలిచి ప్రతిపక్ష హోదా సాధించిందన్నారు. తెలంగాణలోని శివకుమార్ నుంచి పార్టీని మోసగించి లాక్కొని పార్టీ పెట్టిన వ్యక్తి నీవని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా నిర్విరామ కృషితో డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ అన్నారు. 2024 ఎన్నికలలో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలో గెలిచి తన సత్తా చాటిన వ్యక్తి అన్నారు. అటువంటి వ్యక్తి గురించి మాట్లాడే అర్హత జగన్ లేదన్నారు. కన్నతల్లి, చెల్లి, రక్తసంబంధీకులు జగన్‌ను ఛీకొడుతున్నా సిగ్గురావడం లేదన్నారు. త్వరలో జగన్‌ను కలవాలంటే తీహార్ జైలుకో, చంచల్ గూడ జైలుకో వెళ్లాల్సి వస్తుందన్నారు. జగన్ అవినీతి చిట్టా ఆ స్థాయిలో ఉందన్నారు. పులివెందుల కాకుండా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా పోటీ చేసే దమ్ము జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. జగన్ బుద్ధి మారకుంటే రానున్న ఎన్నికలలో సింగిల్ డిజిట్‌కే పరిమితం కావలసి ఉంటుందన్నారు. ఈపాటికి రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు సీట్లను కూటమి అభ్యర్థులే కైవసం చేసుకున్నారన్నారు. 11 సీట్లతో జగన్ ప్రతిపక్ష హోదా ఎలా అడుగుతారని ప్రశ్నించారు. జగన్‌కు ప్రజా సమస్యలు పట్టవని, ప్రజల పన్నుల ద్వారా వచ్చే ఎమ్మెల్యే జీతం తీసుకోవడం మాత్రమే తెలుసని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

మిగతా 3లో




# పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలి

**పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్**

బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా కృషి చేయాలని పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తక్కువ సమయంలో మెరుగుపరుచుటకు, జిడిపి రేటును పెంచడానికి సులువైన మార్గంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 710 బీచ్‌లు ఉన్నాయని తెలిపారు. పర్యాటక రంగంలో ప్రైవేటు వ్యక్తులు నుంచి పెట్టుబడులు వస్తాయని అన్నారు. పర్యాటక రంగంలో ఇతర రాష్ట్రాల నుండి దేశాల నుండి ప్రజలను ఆకట్టుకోవచ్చని అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. దానికి సంబంధించి బీచ్‌ల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. బీచ్‌ల వద్ద రిసార్టులు

మిగతా 3లో



## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం అందిస్తుందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని ధేనువకొండ మరియు గోపాలపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ తో సాగు ఖర్చు లు తగ్గించుకోవచ్చని, రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తామని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియ దున్నాలని తద్వారా భూమిలో కర్భన శాతం పెరుగుతుందని తెలిపారు. కార్య క్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేష్, వ్యవ సాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రేణుక పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించిన: ఎంపిడివో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నారా నాగలక్ష్మి బుధవారం మండలంలోని సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా బొర్రావారిపాలెం పంచాయతీ అచ్యుతపురం గ్రామంలో గ్రామ ప్రజల తాగునీటి కొరకై నూతనంగా నిర్మిస్తున్న పైపులైన్లను పరిశీలించి పనులు వేగవంతం చేసి ప్రజలకు తాగునీరు అందించే విధంగా చర్యలు చేప ట్టాలని సూచించారు. అక్కడ నుండి గరువుపాలెం పం చాయితీలో జరుగుతున్న ఎన్‌ఆర్‌ఐజిఎస్ పనులను పరి శీలించారు. జాబ్ కార్డులు తెచ్చుకోవాలని జాబ్ కార్డులు ఉన్న అందరికీ పని కల్పించాలని చెప్పారు. పని కిరావకి వచ్చినట్లు హాజరు వెయ్యకూడదన్నారు. దానివల్ల పనికి వచ్చేవారికి రోజువారి వేతనం తగ్గుతుందని చెప్పారు.

## విద్యుత్ ప్రభల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి: సిఐ



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ 70 వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా విద్యుత్ ప్రభల నిర్వాహకులు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని సిఐ ఏ.సుబ్బరాజు సూచించారు. పది మంది తక్కువ కాకుండా విద్యుత్ ప్రభల నిర్వాహకులు కమిటీ గా ఏర్పడాలన్నారు. పోలీస్ నిబంధనలు పాటించాలని సూచించారు.. అసభ్యకర మాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలు తిరునాళ్ళ లో చెయ్యరాదనీ, నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. 6 వ తేదీ లోపు విద్యుత్ ప్రభల నిర్వాహకులు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు.

## సిమెంటు, కంకర వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో ఫ్లోరింగ్ ఏర్పాటుకు సిమెంట్ కంకర వితరణ కార్యక్రమం రోటరీ మిత్రుల సౌజన్యంతో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ గతంలో హరిహర గోశాల విశ్వ భారతి రోడ్డులో నిర్వహిస్తూ ఉండేవారని ప్రస్తుతం నూతనంగా ఎం ఆర్ ఎఫ్ టైర్స్ షోరూం వెనుక వైపున చిన్ని అంజి బాబు కు సంబంధించిన స్థలంలో మార్పు చేయడం జరిగిందని అక్కడ నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫ్లోరింగ్ కు అవసరమైన సిమెంటు కంకర మెటీరియల్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పోకూరి శ్రీనివాసరావు, కొల్లా పవన్, గోశాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సన్నాహాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కలెక్టర్లు ను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో మహిళలకు సంక్షేమ పథకాలు అందజేయాలని ఆమె చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు స్థానిక శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను, ప్రజా ప్రతినిధులను అందరిని ఆహ్వానించాలని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో ఒక కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆశించారు. మహిళలకు శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసి మంజూరు పత్రాలను పంపిణీ చేయాలని ఆమె చెప్పారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ సిస్టం కొనసాగించాలని మున్సిపల్ వర్కర్స్ ధర్నా



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 వేలమంది ఆప్కాస్ కార్మికులుగా పనిచేస్తున్నారని ఈరోజు కొత్త ప్రభుత్వం ఆప్కాస్ నుండి తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది, 2014 సంవత్సరంలో ఈ ప్రభుత్వమే279 అను జీవో ని పెట్టి జీతాలు సక్రమంగా ఇవ్వకపోగా అనేక వేల రూపాయల పిఎఫ్ ను చెల్లించకపోవడం వలన రాష్ట్రంలో మా కార్మికులు చాలా ఇబ్బందులు గురయ్యారు. ఈరోజు వరకు కూడా 279 జీవో తాలూకా బకాయిలు చెల్లించలేదు. ఆప్కాస్ ఉండుటవలన కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించడం జరుగుతున్నది అని అన్నారు. కావున ప్రభుత్వం వారు పై విషయంలోను పరిశీలన చేసి ఈ పేద ప్రజల ఉద్యోగ రక్షణను దృష్టిలో పెట్టుకుని ఆప్కాస్ పేరు మార్చి ఇంకొక పేరుతోనైనా ఇదే సిస్టమ్ ను కొనసాగించవలసిందిగా కోరుతున్నామన్నారు. అనంతరం కలెక్టర్‌కి మెమోరడం సమర్పించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు డి. సుబ్బారావు, కార్యదర్శి డొక్కా మాల్యాద్రి, చీరాల అధ్యక్షులు డి. నాగేశ్వరరావు, సెక్రటరీ పి. కామాక్షి, ఏఐటియుసి జిల్లా నాయకులు బత్తుల. శామ్యూల్, సత్యవతి, వెంకటలక్ష్మి, అల్లా బక్షి, ఈశ్వరమ్మ, కుమారి, దుర్గ, విజయలక్ష్మి, బాబురావు, సురేష్ పాల్గొన్నారు.

## విశ్వశాంతి హైస్కూల్లో చక్రపాణి మోటివేషన్ క్లాసులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు విశ్రాంత ఐఏఎస్ అధికారి డి చక్రపాణి ఉపాధ్యాయులకు,విద్యార్థులకు బుధవారం అవగాహన తరగతులు నిర్వహించారు.ముందుగా ఉపాధ్యాయులకు వారు ఏ విధంగా విద్యార్థులకు జ్ఞానం అందించాలి,వారికి ఎంతవరకు అందించాలి దానికి తగ్గజ్ఞానం ఉపాధ్యా యులుగా మనం ముందుగా ఏ విధంగా సాధించాలి అని సవివరంగా తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు ప్రతి రోజు న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకుని, పాఠ్య పుస్తకాల విజ్ఞానంతో పాటు ఈవిజ్ఞానం కూడా మన మేధ స్సు పెరగడానికి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. అదేవి ధంగా పదవ తరగతి తర్వాత ఏరంగాలకు మంచి అవ కాశాలు ఉన్నాయి. వారు ఏరంగాన్ని ఎంచుకోవాలి దానికి ఏవిధమైన ప్రణాళిక రచించాలి అనేది సవివరంగా తెలి పా రు.చక్రపాణి స్కూలును సందర్శించడంలో ముఖ్యపాత్ర పోషించిన బహుగుణ సారధి కి ముఖ్యంగా ధన్యవాదాలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ కరస్పా ండట్ ఎం.పి వెంకట్రావు,భారతుల శ్రీధర్ మాస్టారు,డాక్టర్ పి సి సాయి బాబు రిటైర్డ్ రీడర్ ఇన్ కామర్స్ జి. వెంకటేశ్వర్లు రిటైర్డ్ పి.జి.టి, హెచ్‌ఎం ఫణి పార్థసారథి,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నూతన అభివృద్ధి కమిటీ సభ్యులు సిబ్బందితో పరిచయ వేదిక



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వైద్యశాలలో డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని నిజాంపట్నం సామాజిక వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఇమ్రాన్ ఖాన్, దెబ్బకూటి వెంకట బట్టు డాక్టర్లను కోరారు. బుధవారం నూతనంగా ఎన్నికైన వారు హాస్పటల్ ని సందర్శించి సిబ్బందితో పరిచేరియా కలయిక చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శాలకు కావలసిన సదుపాయాల సమస్యలు ఉంటే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు తీర్చే విధంగా మా వంతు మేము కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. వైద్యశాల ప్రధాన వైద్య అధికారి చిన్నగురువులు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి ఫలితమే వైద్యశాలకు కావలసిన సిసి రోడ్లు, విద్యుత్ నూతన వైరింగ్, వైద్యశాల ఆవరణలో మట్టి లెవెల్ చేయుట మొదలగు మౌలిక వసతులకు 50 లక్షలు తో గ్రాంట్ విడుదల చేసినట్లు మరియు వైద్యం శాలలో పనులు వేగవంతం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అంతేకాక త్వరలో మీ వైద్యశాలలో పోస్టుమార్టం కొరకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వైద్యశా లలో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఇమ్రాన్ ఖాన్, దప్పకూటి వెంకట బట్టు, నిజాంపట్నం పం చాయతీ కార్యదర్శి, ఎం .శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### గీత కార్మికులకు కేటాయించిన

## వైన్ షాపులకు నేడు లాటరీ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గీత కులాలకు కేటాంచిన మద్యంషాపులు కేటాయింపుల లాటరీ,గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా జరుగుతుందని ఎక్సైజ్ సీఐ రవికుమార్ తెలియజేశారు. షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 6వ తేదీ ఉదయం గం 8 లకు కలెక్టరేట్ హాల్లో హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడీలు దోహదం



కొల్లూరు, మేజర్‌న్యూస్: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్ వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని దోనేపూడి సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ ఫజరున్నీసా అన్నారు.బుధవారం దోనేపూడి అంగన్వాడీ కేంద్రాలలో ఈసిసిఈడే కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు.

## ప్రమాదవశాత్తు గోడ కూలి వ్యక్తి మృతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పాత ఇండ్లను కాంట్రాక్టుకు తీసుకుని, ముఠా పని వారితో తొలగించే షేక్ అన్వర్ వలి(58) ప్రమాదవశాత్తు గోడ కూలి మృతి చెందిన సంఘటన భట్టిప్రోలులో చోటుచేసుకుంది. భట్టిప్రోలు యస్ ఐ యం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం పాత ఇండ్లు తొలగించే క్రమంలో గోడను తొలగిస్తున్న అన్వర్వలి పై గోడకూలి తల కు,నడుముకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ నేపథ్యంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్య చికిత్సలు పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య షేక్ సాబీర్ ఉన్నిసా ఇచ్చిన రిపోర్టు ప్రకారం కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యుత్ తో పాటు డ్రాయింగ్, ఆటల పోటీలలో ముందుండాలని నిజాంపట్నం స్టేషన్ ఎస్ఐ కె. తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని ముత్తిపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు లింగ సమానత్వం పై పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉదయం ఆరు గంటలకే మద్యం అమ్మకాలు




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం సెంటర్ సమీపంలో గల గాయత్రి వైన్స్ వద్ద అనుమతులు లేని అక్రమ మద్యం ఉదయం ఆరు గంటలకే అందుతుంది. మద్యం ప్రియులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చి అక్కడే కూర్చుని మద్యం త్రాగుతున్నారు. అధిక ధరలతో విచ్చలవిడి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పత్రికల్లో వార్త కథనాలు వస్తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఉండటం గమనార్హం.

## ప్రేమించలేదని యువతిపై దాడి

### సముద్రతీరానికి తీసుకువేల్లి దాడి చేసిన వైనం

### పోలీసులుకు ఫిర్యాదు చేసిన యువతి తల్లి

### చీరాల ప్రయివేట్ హాస్పిటల్లో యువతికి చికిత్స

చీరాల, మేజర్‌న్యూస్: ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్న యువకుడు తనను ప్రేమించాలని అదే కళాశాలకు చెందిన యువతిని వేదిస్తూ ఆ యువతిని నమ్మించి సముద్రతీరముకు తీసుకువెళ్లి ప్రేమించలేదని ఆమెపై దాడికి పాల్పడిన ఘటన వేటపాలెం మండలం కటారిపాలెంలో బుధవారం వెలుగు చూసింది. అందిన వివరాలు మేరకు చీరాల పట్టణంలో నివాసం ఉంటున్న విద్యార్థిని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతుంది. అయితే చీరాల నల్లగాంధీ బొమ్మ సెంటర్‌లో నివాసం ఉంటూ అదే కళాశాలలో బిటెక్ చదువుతున్న పూజెష్ అనే యువకుడు ప్రేమ పేరుతో గత కొంత కాలంగా నుండి ఆమెను వేదిస్తున్నాడు. ఈ విషయం పై గతంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కుడా యువతి కుటుంబ సభ్యులు పిర్యాదు ఇవ్వటం జరిగింది. అయినప్పటికి ఆ యువకుడి తీరు మారకపోగా మరల ఆ యువతిని వేదిస్తూ మాట్లాడాలని నమ్మించి సముద్రతీరం వద్దకు తీసుకువెళ్లి ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాడు. స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించడం జరిగిందని యువతి తల్లి అవుట్ పోస్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో యువతి తల్లి పిర్యాదు మేరకు హాస్పిటల్‌కు చేరుకొన్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## 11 సీట్లొచ్చిన జగన్ సిగ్గుపడాలి

**మొదటి పేజీ తరువాయి** సెక్యూరిటీ కన్నా జగన్మోహన్‌రెడ్డి సెక్యూరిటీ ఎక్కువని సందర్భంగా తెలిపారు. రవిప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ జిల్లా నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక శక్తి అని, అతని గురించి విమర్శించేటప్పుడు ఒకసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించి 12 సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్న వ్యక్తి పవన్‌కళ్యాణ్ అన్నారు. నేడు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుంచి అత్యధిక నిధులు రాబట్టటంలో  పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అంధకారంలో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థకు కొత్త ఊపిరి పోసారన్నారు. కూటమి ప్రభుత్వం బలంగా ఉండటానికి పవన్ కళ్యాణ్ కారణమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. ఈనెల 14న పిఠాపురంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల కళ్యాణ్, కార్యదర్శి రాంబాబు, ఒంగోలు పట్టణ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, నాయకులు యానిస్ తదితరులు పాల్గొన్నారు.

## పి -4 సర్వేను వేగవంతం చేయాలి

### మండల ప్రత్యేక అధికారి బేబిరాణి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిదగ్రామాలకు సంబందించి గృహలకు సంబందించి పి -4 సర్వేను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి బేబిరాణి  పేర్కొన్నారు. బధవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో పి - 4 సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బేబిరాణి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎవరు అలసత్వం వహించరాదన్నారు. తదుపరి గ్రామాలవారిగా సర్వేలను ఎంతవరకు పూర్తి చేసారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఇన్ చార్జి ఇఓపి ఆర్‌డి మురళీమోహన్, సూపర్ నెండెంట్ దక్షిణామూర్తి, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రానిది రైతు వంచన పాలన

### రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలకు తిలోదకాలు

### సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ధర్నాలో నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలోని రైతులను వంచించి, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా దేశంలో ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా  ప్రకాశం జిల్లా కన్వీనర్, దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి మరియు స్వాతంత్ర సమరయోధురాలు  పొణక కనకమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆచార్య రంగా పేరిట రైతుబంధు అవార్డు గ్రహీత చుండూరి రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక పాలనను  నిరసిస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్, రైతుబంధు అవార్డు గ్రహీత చుండూరి రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలో ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగితే  82 కోట్ల మంది ప్రజలకు చౌక దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను ఎందుకు పంపిణీ చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. 2014 ఎన్నికలకు ముందు విదేశీ బ్యాంకులలో ఉన్న దేశీయ నగదును  వెనక్కి తెచ్చి ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షల వంతున పంపిణీ చేస్తానని, ఎన్నికలలో గెలిచి 10 సంవత్సరాలు దాటిన 15 పైసలు కూడా వేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జుజురి జయంతి బాబు, పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి కోటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనూరి వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ సాయి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. లలిత కుమారి, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. హనుమంతరావు, అభ్యుదయ రచయిత పిన్నిక శ్రీనివాసరావు, పలువురు కార్మిక కర్షక నాయకులు పాల్గొని ఈనెల 10వ తేదీ గుంటూరులో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాను  జయప్రదం చేసేందుకు జిల్లా నుండి విరివిగా పాల్గొనేందుకు ప్రజల సమాయత్తం చేయాలని నిర్ణయించారు.

# పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులు జిల్లా ప్రాముఖ్యతను తెలుసుకునే విధంగా వారిని ఆకట్టుకోవడానికి హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాలలో చేనేత చీరల తయారీ విధానం గురించి, జీడిపప్పు ప్రాసెసింగ్ గురించి, రొయ్యల ప్రాసెసింగ్ గురించి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటి గురించి వివరించడానికి శిక్షణ పొందిన వారిని నియమించాలని అన్నారు. పర్యాటకులు, యువకులు బీచ్లకు ఫోటోషూట్లు, రీల్స్ తయారు చేయడానికి ఎక్కువగా వస్తుంటారన్నారు. వారికి బీచ్‌లో బీచ్ స్పోర్ట్స్, హౌస్ బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాల చీరల గురించి ఒక కథనాన్ని తయారు చేయాలని అన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా బీచ్ దగ్గర వివిధ రకాలైన భోజన స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. భోజనం చాలా రుచికరంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిసార్ట్‌ల నిర్వహణ బాగుండాలన్నారు. బీచ్ దగ్గర రోడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీళ్లు, కాలువలు, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. పర్యాటకులు బీచ్‌కు వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో సంతోష దాయకంగా ఉండాలే తప్ప నిరాశకు గురి కాకూడదన్నారు. కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మొత్తం 6 బీచ్‌లు ఉన్నాయని తెలిపారు. చీరాల ఓడరేవు, పాండురంగాపురం, సూర్యలంక, విజయ లక్ష్మీపురం, రామాపురం, పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్‌లు ఉన్నాయని వివరించారు. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రముఖ దేవాలయాలు, బీచ్ దగ్గర చేపట్టే పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాటితోపాటు బాపట్లలో 50 హెక్టార్లు, చీరాలలో 50 హెక్టార్లలో ఏర్పాటు చేసిన నగరవరం గురించి వివరించారు. అనంతరం జిల్లాలో బీచ్ దగ్గర రిసాట్ల యజమానుల సమస్యల గురించి, చేపట్టవలసిన పనుల గురించి  సుదీర్ఘంగా చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, బీచ్‌ల అభివృద్ధికి గురించి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. రిసార్ట్‌ల యజమానులు వారి సమస్యల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటిని సాధించుటకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసుకోవాలని, పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఏఎస్పీ విఠలేశ్వర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, రిసార్ట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులోని ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు, జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్: హత్య కేసులోని ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు, జరిమానాను ఒంగోలు మూడువ ఏడిజే కోర్టు విధించింది. నిందితులకు శిక్ష పడటంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. పామూరుకు చెందిన షేక్ ఖాసింపీరా (63) అనే వ్యక్తి తన కుమారుడు ఎస్‌కె మహబూబ్ బాషా (30)తో కలిసి టెంట్ హౌస్ షాప్ పెట్టుకొని జీవిస్తున్నట్లు తన తమ్ముడు జిలాని అదే గ్రామానికి చెందిన మజున్న నయబా ఏ. సున్నా (26) అనే వ్యక్తిని బేల్దారి పనుల నిమిత్తం నిర్మల్ జిల్లాకు తీసుకొని వెళ్లాడు. అక్కడ కొన్ని రోజులు పనిచేసి మేస్త్రీకి తెలియకుండా తన స్వగ్రామంకు వచ్చినట్లు, సదర విషయమై జిలాని మజున్న నయబా ప్రశ్నించగా ఘర్షణ జరిగినట్లు షేక్ ఖాసింపీరా (మృతుడు) మజున్న నయబా మందలించినట్లు తదుపరి  15.01.2017న మధ్యాహ్నం షేక్ ఖాసింపీరా మరొక తమ్ముడుతో గొడవపడి కొట్టినట్లు ఆ విషయమై షేక్ ఖాసింపీరా తన కుమారుడు మందలించినట్లు, అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో తన టెంట్ హౌస్‌ను క్లోజ్ చేసి తిరిగి ఇంటికి వెళుతుండగా ముద్దాయిలు మజున్న నయబా ఏ సున్నా(26), మజున్నా రసూల్ (22) ఏ మజున్నా బాబు (22), మజున్నా ఖాజా (33), ఏ మజున్నా మస్తాన్ ఏ మస్తాన్ సాహెబ్( 65) ముద్దాయిలు షేక్ ఖాసింపీరా, కుమారుని కత్తితో, క్రికెట్ బ్యాట్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు.

నిందితులపై నేరనిరూపణ చేసినందున బుధవారం ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి డి. రాములు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగారశిక్ష, ఒక్కొక్కరికి రూ.7,500లు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రంలో 'ఈసీసీఈ' దినోత్సవం



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో 'ఈసీసీఈ' (ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్) పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా 'ఈసీసీఈ' డే పురస్కరించుకుని  వయసుకు తగ్గ బరువు వయసుకు తగ్గ ఎత్తు లేకుండా లోప పోషణతో ఉన్న పిల్లలకు వారి తల్లిదండ్రులను పిలిచి వారి ఎదురుగా ఎత్తు బరువు చూసి తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు అందించిన బంగారు దుకాణం యజమానులు




పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలంలో నేర నియంత్రణ కోసం నిఘా నేతరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందుకు స్పందించిన పట్టణంలోని బంగారు దుకాణం యజమానులు మేమున్నామంటూ ముందుకు వచ్చారు. బంగారు దుకాణం అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వివేమనను కలిసి 14 సీసీ కెమెరాలను అందజేశారు.

మండలంలో నేర నియంత్రణ కోసం టి.వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఎస్సై వి.వేమనకు 14 సీసీ కెమెరాలను అందించిన పొదిలి బంగారు షాపుల అసోసియేషన్ నాయకులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నేర నియంత్రణలను పోలీసులు చేస్తున్న కట్టడి కార్యక్రమంలో మండల, పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఎస్సై వి.వేమన కోరారు.

## రెండు బైక్‌లు డీకొని ఒకరు మృతి


ముండ్లమూరుమేజర్ న్యూస్.మండలం ఉల్లగల్లు ఐఓసీఎల్ పెట్రోల్ బంకు ఎదురురెండు బైకు లు డికొన్నాయి.ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. వీరిలో చెన్నయ్య, శివకోటిరెడ్డి ఒకబైక్ పై ఉన్నారు, రెండవ బైకుపై జిల్లెల్లమూడి సురేష్ ఉన్నారు. ఎదురెదురుగా ఢీకొనటం వలన ఈ ప్రమాదం జరిగింది. గాయాలైన ముగ్గురిని దర్శి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వీరిలో చెన్నయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స పొందుతూ దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతునిదిపొదిలి మండలంలోని ఉన్న గురవాయపాలెం. ఎస్.ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి కార్యకర్త మృతి

### దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన డాక్టర్ లక్ష్మీ

దర్శి మేజర్ న్యూస్ మండలంలోని తానం చింతలకు చెందిన టిడిపి కార్యకర్త కొమిరిశెట్టి కోటేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయి గత కొద్దిరోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి దిగ్భ్రాంతి చెందారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిన విషయమే. ఆయన మృతి టిడిపి కి తీరని లోటు అని లక్ష్మి, సాగర్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటి నుంచి వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠ ఉత్సవాలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠ ఉత్సవాలు ఈ నెల 6 నుండి 9వ తేది వరకు వైభవంగా నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా గురువారం సాయంత్రం 6గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, గణపతిపూజ, అంకురార్పణ 7వతేది శుక్రవారం ఉదయం విష్వక్సేనపూజ, పంచగవ్య ఆరాధనం, పంచగవ్యప్రాశనం, హెూమపూజలు, తీర్థప్రసాద వితరణ సాయంత్రం వివిధ పూజలు, అగ్నిప్రతిష్టాపన, హెూమపూజలు, నివేదన, తీర్థప్రసాదా లు వితరణ అదేవిధంగా 8వ తేది శనివారం ఉదయం వివిధ పూజలు హెూమపూజలు,క్షీరాదివాసం, జలాదివాసం, హెూమపూజలు నివేదన, తీర్థప్రసాదాలు వితరణ మధ్యాహ్నం విగ్రహాల గ్రామోత్సవం అనంతరం సాయంత్రం వివిధ రకాల పూజలు హెూమపూజలు నివేదన తీర్థప్రసాదాలు వితరణ 9వతేది ఆదివారం ఉదయం వివిధ రకాల పూజలు,హెూమాలు, యంత్ర ప్రతిష్ఠ, 10గంటల నుండి విగ్రహా, విమానశిఖర, గరుడ, జీవధ్వజ, రాజగోపుర ప్రతిష్ఠ నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కుంభప్రదక్షిణ, జీవకళావాహనం, గోదర్శనం, కుంభదర్శనం, కన్యాదర్శనం, నీరాజనం సర్వదర్శనం ఏర్పాటు చేయనున్నట్లు తదుపరి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీస్వామివారి శాంతికళ్యాణ మహెూత్సవం నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుపబడునని సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించబడునని ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మహిళా దినోత్సవం ఏర్పాట్లపై అనుబంధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు ముందస్తుగా క్రీడా పోటీలు నిర్వహించాలని విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో వేడుకలు వైభవంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళ దినోత్సవానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. విభిన్న రంగాలలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న మహిళలను గుర్తించి పురస్కరించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రుణాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలన్నారు. డి ఆర్ డి ఏ, మెప్మా పరిధిలోని పొదుపు సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలు ఆర్థిక ఎదుగుదలకు చేయూత, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న మహిళలను గుర్తించి, అలాంటి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు ఇవ్వాలన్నారు. వేడుకల కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలందరికీ తాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులకు కేటాయించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి విఠలేశ్వర్, డి ఆర్ డి ఏ పి డి పద్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, మోడల్ అధికారి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ బట్టీలపై పోలీసుల దాడులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోద యం 2.0 కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ప్రొహి బిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట రెడ్డి ఇఎస్ఇటిఎఫ్ సిఐ మార్కాపురం, దోర్నాల పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ వారి సిబ్బందితో కలిసి పనుకుమడుగు గ్రామంలోని దక్షణ దిక్కున ఉన్న ఫారెస్ట్ నందు 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగినది. నాటు సారా తయారీ బట్టీల మీద నిరంతరం దాడులు కొనసాగిస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆకస్మికంగా దాడులు జరిపామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన,అమ్మిన, నిల్వ ఉంచిన ఎనిమిది సంవత్సరములు జైలు శిక్షతోపాటు ఐదు లక్షల జరిమానా విధిస్తామని మార్కాపురం మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరెడ్డి హెచ్చరించారు. గ్రామ ంలో ఎవరైనా నాటు సారా తయారుచేసిన అమ్మిన 944090 2505 నెంబర్‌కు సమాచారం అందించాల న్నారు. సమా చారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతా మన్నారు. చేయి చేయి కలిపి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన నాటు సారాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దం దుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# వాలీబాల్ విన్నర్స్‌గా సెయింట్ ఆన్స్ కాలేజీ జట్టు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థుల వాలీబాల్ జట్టు ఎస్.ఆర్.యం యూనివర్సిటీ జాతీయ స్థాయి యూత్ పెస్టివల్‌లో వాలీబాల్ పోటీలలో విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కళాశాల కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ గుం టూరులో ఇటీవల జాతీయ స్థాయి యూత్ పెస్టివల్ మిలన్ 2025 సందర్భముగా జరిగిన వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 24 జట్లతో పోటీపడగా సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజి జట్టు స్వర్ణ ఆంధ్రా ఇంజినీ రింగ్ కాలే జి నర్సపూర్ జట్టుతో జరిగిన ఫైనల్స్‌లో గెలిచి విన్నర్స్‌గా నిలచి రూ.30వేలు నగదు బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ జట్టులో ఆర్. రమణ, జి.వి.ఆర్. తేజా రెడ్డి, కె.ఆండ్రూస్, జి.మైకేల్, కె.డాని, కె.సాయి కుమార్, ఎం.రేవంత్ వెంకట మణి కుమార్‌ల జట్టు పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. ఈ సంద ర్భమగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, డా.సి.సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటే షన్స్) వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొని వాలీబాల్ జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం అమృతలూరు గ్రామానికి చెందిన నాన్నేపగా సువర్ణ,మోపర్రు గ్రామానికి చెందిన పేర్లి వెంకయ్య లు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచు సుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు ను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో నాన్నేపగా సువర్ణ కు రూ 27,515లు పేర్లి వెంకయ్యకు రూ 20,000లు మొత్తం రూ 47,515 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి,వారి కుటుంబ సభ్యులకు బుధవారం చెక్కురూపం లో మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అందించారు.

# జిల్లా సహకార సంఘం అభివృద్ధిపై సమీక్ష



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వాణిజ్య వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిస్ట్రిక్ట్ కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా వాణిజ్య కార్యకలాపాలు చేపట్టడానికి తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా వాణిజ్య కార్య కలాపాలు నిర్వహించడానికి అవసరమైన అనుమతులను సంబంధిత శాఖల ద్వారా తీసుకోవాలని ఆయన చెప్పారు. డిస్ట్రిక్ కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా మల్టీపర్పస్ గోడౌన్ లను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే పెట్రోల్ బంకులు, ఫెర్టిలైజర్స్ షాపులు, జనరిక్ మందుల షాపులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. డిస్ట్రిక్ కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా ధాన్యం సేకరణ కేంద్రాలు, వే బ్రిడ్జి లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రికార్డుల కంప్యూటరీకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి సిహెచ్.శ్యాంసన్, వ్యవసాయశాఖ జెడి రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ జెడి వేణుగోపాల్, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సి.ఇ.ఓ ఫణి కుమార్, ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సి.ఇ. ఓ బిందు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇటిసిలో రెండు రోజుల రాష్ట్రస్థాయి కార్యశాల



బాపట్ల, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రంలో రెండు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమము బుధవారం ప్రిన్సిపాల్ డి. వెంకట్రావు అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రములో రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ మహిళా, బాలికల స్నేహపూర్వక గ్రామ పంచాయతీలుగా గుర్తించబడిన 26 జిల్లాలకు చెందిన 26 గ్రామ పంచాయతీల మహిళా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు భాగస్వాములుగా ఈ శిక్షణలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ జాయింట్ డైరెక్టర్ జీవి. శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ మహిళా, బాలికల స్నేహపూర్వక పంచాయతీలు అంటే ఏమిటి, ఆదర్శవంతమైన మహిళా, బాలికల స్నేహపూ ర్వక గ్రామపంచాయతీగా తీర్చిదిద్దటంలో గ్రామ పంచాయతీ పాత్ర, లింగ ఆధారిత హింసను పరిష్కరించడంలోనూ, లింగ నిర్ధారణను నిరోధించడంలోనూ గ్రామపంచాయతీ పాత్ర, బాల్య వివాహాలు నిర్మూలించడంలో గ్రామపంచాయతీ పాత్ర, మహిళ గ్రామసభ నిర్వహణ ఏర్పాటుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించడం, హైబ్రిడ్ మోడల్ అనగా న్యూఢిల్లీ నుంచి ఆన్లైన్లో, ఇటీసి బాపట్లలో ప్రత్యక్ష శిక్షణా ద్వారా ఇవ్వడం జరుగుతుంది.26 మోడల్ మహిళా బాలికల స్నేహపూర్వక గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జాయింట్ డైరెక్టర్ ఆర్.కేశవరెడ్డి , డిప్యూటీ డైరెక్టర్ జి.రమణ, ఎన్ ఐ ఆర్ డి, ఎం ఓ పి ఆర్ కన్సల్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# దప్పిలి లక్ష్మమ్మకు ఎమ్మెల్యే ముత్తుముల నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నరవ రోడ్డులోని ఆనంద నిలయం అపార్ట్మెంట్లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే కీ.శే. దప్పిలి పాండురంగారెడ్డి సతీమణి మాజీ ఎంపీపీ లక్ష్మమ్మ (100) మంగళవారం సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల నుండి గిద్దలూరు చేరుకొని వారి భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు పలువురు ముఖ్య నాయకులు నివాళులు అర్పించారు.

# వివాహ వేడుకలో టిడిపి నేతలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు గ్రామంలో యక్కంటి తిరుపతిరెడ్డి కుమారుడు లక్ష్మిరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, హనుమంతుడుపాడు గ్రామ, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయంపై నాయకుల హర్షం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి అఖండవిజయం సాధించిన టిడిపి సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అదేవిధంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుపై మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధిని చూసి పట్టభద్రులు మేధావులు కూటమి అభ్యర్థులకు ఓటువేసి గెలిపించారని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం తెలుగు దేశం కూటమి ప్రభుత్వంతో సాధ్యమన్నారు. శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్‌లకు మండల టిడిపి తరపున ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు పట్టభద్రుల ఓటర్లకు ధన్యవాదాలు తెలువుతున్నట్లు నాయకులన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, నాయకులు బత్తుల వెంకటాద్రి, పసుపులేటి గురుకృష్ణ,రాయని వెంకటేశ్వర్లు, కె.వెంకటకొండయ్య, బి.తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏపి మారిటైం బోర్డు చైర్మన్ సత్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు




పొదిలి, మేజర్‌న్యూస్: ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యాను బుధవారం టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషాలు కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, బొకేలు అందించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని వారు కోరారు. నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# టిడిపి హయాంలో సంతోషంగా రైతులు: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: గత ఐదేళ్ల పాలనలో రివర్స్ టెండరింగ్ ప్రభుత్వం వల్ల పంట కాలువలు ఎలాంటి మరమ్మత్తులు అభివృద్ధి జరుగలేదని టిడిపి అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించటంతో పంటలు బాగా పండి రైతులందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. బుధవారం అమరావతి శాసనసభలో జరిగిన ఎపి బడ్జెట్ సెక్షన్ జీరో అవర్ సమావేశాలలో జీరో అవర్లో ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. గుంటూరు నుండి ప్రకాశం కు వచ్చే ప్రధాన వాటర్ కెనాల్ పర్చూరు,చీరాల వైపుకు సబ్ కెనాల్ ద్వారా నీరు వస్తుంది అన్నారు.అయితే నీరు వచ్చే క్రమంలో కాలువలు బాగా దెబ్బ తిన్నాయని సభ ద్వారా మంత్రి దృష్టికి తీసుకు వెళ్తున్నా అన్నారు. రాబోయే సీజన్‌కి ముందుగానే కాలువలన్ని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు.అదే విధంగా మొటుపల్లి వద్ద ఎన్ టి ఆర్ ప్రారంభించిన పథకం కూడా ఉందని దానితో పాటు చీరాల ప్రాంతంలో 5 ఎత్తిపోతల పథకాల ఉన్నాయి అని వాటిని కుడా రిపేరు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ మెయిన్ కెనాల్ సమస్యలు పరిష్కారం అయితే చీరాల టౌన్ కు అలాగే మండలాలకు కూడా దీని ద్వారానే తాగునీరు తీసుకోవాల్సిన అవసరం ఉంది నిధులు కేటాయించి సమస్యలు పరిష్కారించాలని కోరారు.



## దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం బింగినపల్లి పంచాయితీ ఎస్టీ కాలనీలో శ్రీరాములు వారి దేవాలయంలో పూజలు నిర్వహించి అక్కడే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని దామచర్ల సత్య జన్మదిన కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్టీ మహిళ ఆడపడుచులకు బింగినపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దామచర్ల సత్య పుట్టినరోజు వేడుకలు ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నిబోయిన మాలకొండయ్య, సాగు నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, నూకసాని శ్రీనివాసులు, నూకసాని శివ కోటయ్య, నూకసాని రాకేష్, మాదాల రాంబాబు, అల్లడి ఏడుకొండలు, మంచు మాలకొండయ్య, మద్దెల వెంకటేష్, చప్పిడి శేఖర్, బక్క రమణారెడ్డి, ఎస్టి నాయకులు రమణయ్య, శ్రీను, రాములు, రాములమ్మ, అంజయ్య, ఆదిలక్ష్మి, సుధీష్ణమ్మ, రేణు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాట్ జీపీటీ, ఏఐ అంశాలపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో చాట్ జీపీటీ, ఏఐ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓపెన్ ఏఐ, చాట్ జీపీటీ అంశంలో నిష్ణాతులైన చక్కా బాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చాట్ జీపీటీ, ఏఐ టెక్నాలజీలు ప్రపంచాన్ని శాసిస్తున్నాయని, దాంట్లో ఉండే అవకాశాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా క్విస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఏఐ టెక్నాలజీలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. క్విస్ విద్యార్థులకు ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాటజీని పరిచయం చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు బాలాని ప్రశంసించి ఆయనకు సన్మానం చేశారు. కార్యక్రమాన్ని సీఎస్ ఈహెచ్ వోడీ బుజ్జిబాబు, ఏఐఎమ్ ఎల్‌హెచ్‌వోడీ డాక్టర్ జి.ఎల్.వి ప్రసాద్ పర్యవేక్షించారు.ఐటీహెచ్‌వోడీ డాక్టర్ టి.సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేస్‌లో 'పవర్ సిస్టమ్స్'పై గెస్ట్ లెక్చర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: 'పవర్ సిస్టమ్స్'పై స్థానిక ఫేస్ ఇంజనీరింగ్ కాలేజీలో త్రిపుల్-ఈ తృతీయ సంవత్సరం చదువుతున్న విచార్థులకు గెస్ట్ లెక్చర్ సిర్వహిఒచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫేస్ కాలేజీ పూర్వపు విద్యార్థిని, ఆర్.యన్.టి.బి.సి చెన్నైలో ఇంజనీర్, డిజైనర్‌గా పని చేస్తున్న రాచ నితీష హాజరయ్యారు. ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పవర్ సిస్టమ్స్‌లో వచ్చిన మార్పులను గురించి విధ్యార్థులకు అవగాహన కల్పించారు. వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా విధ్యార్థులు ప్రతి విషయం గురించి అవగాహన కలిగియుండాలని విధ్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అదే విధంగా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్.జి.వి.కె. మూర్తి మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చర్స్‌కు విధ్యార్థులు హాజరవ్వడం వలన కొత్త విషయాల గురించి అవగాహన కలుగుతుందని ఇటువంటి గెస్ట్ లెక్చర్స్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. కాలేజీ మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుల్-ఈ విభాగాధిపతి జి.నాగరాజు, కో-కన్వీనర్ జగధీశ్వర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ కె.నరేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీఫ్ సెక్రటరి హరిజవహర్‌లాల్‌ను కలసిన మల్లిఖార్జునరావు



ఒంగోలు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చీఫ్ సెక్ర టరీ హరి జవహర్లాల్‌ని బుధవారం పగడాల మల్లికార్జునరావు మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి శ్రీకాళహస్తిలో పూజ చేయించినటువంటి రుద్రాక్ష మాలతో గౌరవించి ఆశీర్వచనం చేయటం జరిగింది.

## సమస్యలు పరిష్కారానికి కృషి

### చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి మేజర్ న్యూస్. నగర పంచాయతీ లో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. దర్శి మున్సిపల్ పరిధిలోని 3,4 వార్డు లో చైర్మన్ పర్యటించారు. మున్సిపల్ చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన మంచినీటి పైప్ లైన్లను పరిశీలించారు. చైర్మన్ అలాగనే మరికొన్నిచోట్ల సిసి రోడ్లు సైడ్ కాలువలు ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ , వర్క్ ఇన్స్పెక్టర్ దేవ ,3 వార్డు కౌన్సిలర్ దినకర్,4 వార్డు నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఎన్జీవో సంఘ భవనం నందు ప్రకాశం జిల్లాలోని మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు అన్ని శాఖల్లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలను ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.పద్మజాతి ప్రారంభించారు. మహిళా ఉద్యోగులకు లెమన్, స్పూన్, మ్యూజి కల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలను ఎన్జీవో సంఘ అధ్యక్షులు కామ్రేడ్ శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ప్రకాశం జిల్లా మహిళా ఉద్యోగుల జిల్లా చైర్‌పర్సన్ కామ్రేడ్ కోటేశ్వరమ్మ, కన్వీనర్ శిరీష, ఆటల పోటీలు నిర్వహించారు. రేపు టెన్ని కాయిట్, సింగింగ్ కాంపిటీషన్, స్కిప్పింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ మొదలగు పోటీలు నిర్వహించారు. మిగతా ఉద్యోగులందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ నాయకులు శివకుమార్, ఏడుకొండలు, ప్రసన్న, రామాంజనేయులు, విజయ్, రవితేజ, కరిముల్లా పట్టణ



సంఘం అధ్యక్షులు మంజేష్, కార్యదర్శి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు ఆడిట్ శాఖ ఉద్యోగులు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది బీమా శాఖ ఇంకా అన్ని కార్యాలయాల మహిళా ఉద్యోగుల పాల్గొని విజయవంతం చేశారు.

## నూతన వధువును ఆశీర్వదించిన కదిరి పార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకు లు,ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల కుమార్తె సుస్మిత వివాహం సందర్భంగా బుధవారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పామూరులోని శ్రీరామ్ శ్రీనివాసులు నివాసగృహానికి వెళ్లి పెండ్లికుమార్తె సుస్మితను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట పామూరు మాజీసర్పంచ్ డి.వి.మనోహర్, పలువురు స్థానికులు ఉన్నారు.

## నేడు మద్యం షాపులకు లాటరీ



నగరం, మేజర్‌న్యూస్: కల్లుగీత కులాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించినం దున స్థానిక మండల పరిధిలోని గౌడ్ కుల స్తులకు ఒక షాపు కేటాయించగా, జిల్లాకు చెందిన గౌడ్ కులస్తుల నుంచి వచ్చిన దరఖాస్తుదారులకు ఈ నెల 6వ తేదీ అనగా రేపు ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కాంపౌండ్‌లోని పిజిఆర్ హాలులో లాటరీ నిర్వహిస్తారని స్థానిక పోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్పూరి శ్రీరామ్‌ప్రసాద్ చెప్పారు. ఇదే లాటరీ గత ఫిబ్రవరి నెల 10వ తేదీన నిర్వహించాల్సి వుండగా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడ్డాయన్నారు. లాటరీలో దరఖాస్తు చేసిన వారంతా పాల్గొనాలని శ్రీరామ్‌ప్రసాద్ కోరారు.

### పొట్టి శ్రీరాముల పవిత్ర స్మృతి పరిరక్షణ సమితిలో

## నాగమనోహర్ లాహియాకు సభ్యత్వం



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఆవిర్భావకర్త, అమర జీవి శ్రీపొట్టి శ్రీరాములు పవిత్రస్మృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గుడివాడ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేటపాలెం వాసి పల్లపోలు నాగ మనోహర్ లోహియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ లైఫ్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగ మనోహర్ లోహియా మాట్లాడుతూ లైఫ్ మెంబర్‌గా సభ్యత్వం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలుపుతూ, మనస్ఫూర్తిగా నా సభ్యత్వాన్ని సమ్మతిస్తూ తగురీతిలో న్యాయం చేకూర్చగల వాడనని సభా ముఖంగా తెలియపరిచారు. బాపట్ల పార్లమెంటరీ అభ్యర్థిగా 1996లో పోటీ చేయడం జరిగిందని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నట్లు మీడియాకు తెలిపారు.

## హుండీ ఆదాయం లెక్కింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలను బుధవారం సిబ్బంది లెక్కింపు నిర్వ హించారు. గత ఏడాది మార్చ నుండి ఈ ఏడాది మార్చి 05వ రకు సంబంధించి లెక్కింపు జరిగింది. మొత్తం ఆదాయం రూ.1,31,828/- వచ్చాయని దేవాదాయశాఖ ఇనిస్పెక్టర్ యం. వెంకటేశ్వరరావు ఆలయ ఈవో గుంటుపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, లగ్గిశెట్టి అం జయ్య, అర్చకులు లక్ష్మీనారాయణ, అటెండర్ రామయ్య పాల్గొన్నారు.

## జిల్లా రగ్బీ పురుషులు, స్త్రీల జట్ల ఎంపిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఆర్ట్స్, సైన్సు కళాశాలలో ఈనెల 7 వ తేదీన బాపట్ల జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సీనియర్ పురుషులు,స్త్రీల విభా గంలో జిల్లా జట్ల ఎంపికలు జరు గుతాయని జిల్లా సెక్రటరీ పిట్టు సుబ్బారెడ్డి తెలిపారు. రగ్బీలో పాల్గొనే క్రీడాకారులు మార్కుల లిస్టు, పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకురా వాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 7702564907 ను సంప్రదించాలని కోరారు.

# మహిళా సాధికారత ఉత్సవాల్లో చిత్రలేఖనం పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు మహిళా సాధికారత వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 5 వ రోజు బుధవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలలోని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాల, కళాశాలలో లింగ సమానత్వం అను అంశం పై పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, తమ సృజనాత్మకతతో సమానత్వాన్ని ప్రతిబింబించే చిత్రాలను గీయడం జరిగింది. విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యము. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు బహుమతులు అందజేయడం జరుగుతుంది. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధా న్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని, మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ధైర్యంతో పరీక్షలు రాస్తే విజయం తప్పకుండా వస్తుందని మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ ఏ.రామచంద్రరావు సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ ఆంధ్ర రత్న ఉన్నత పాఠశాలలో10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా మెటీరియలు రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలోఅనేక మంది దాతల సహాయ సహకారంతో అందచేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో దాతల సహకారంతో చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ వేదిక ద్వారా సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య చాలా అవసరం అన్నారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించడం చాలా గర్వంగా ఉందని గత కొన్ని సంవత్స రాల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ అంద రికి తోడుగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిరియాల ప్రవీణ, పట్టణ ఆదర్శ వేదిక అధ్యక్షులు బి.వి. మోహన రావు, సభ్యులు కె.ఆనంద రావు, కె . వెంకటేశ్వర రావు, ఎన్. సాయి కృష్ణమాచార్యులు, కె.నటరాజు, సుందర రావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# 'ఛలో పార్లమెంటు'ను జయప్రదం చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు రవాణా రంగం పరిరక్షణకై, కార్మిక చట్టాలు అమలు చేయాలని, డీజిల్, పెట్రోల్ ధరలు, బీమా ప్రీమియం, టోల్ చార్జీలను తగ్గించాలని, అసంఘటిత రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం చేయాలని ,మోటార్ ట్రాన్స్పోర్ట్ యాక్టు సవరణను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆటో, ప్రైవేట్ బస్సులు, ప్రైవేట్ స్కూల్ బస్సు, ట్యాక్సీ, ప్రైవేటు అంబులెన్స్ తదితర రవాణా రంగా కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయని వీరిని ఆదుకోవాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 'చలో పార్లమెంటు' ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రవాణా రంగా కార్మికులు పాల్గొని జయప్రదం చే యాలని ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కుమ్మరకుంటల సెంటర్ నందు ఆటో స్టాండ్ దగ్గర ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయ కులు షేక్ రఫీ, రసూల్, నాగయ్య, సిద్దయ్య, సిఐటియు నాయ కులు డి.థామస్, టి.ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండపై వైసిపి కపట ప్రేమ: బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా పశ్చిమ ప్రకాశం ప్రజలను తీవ్రంగా మోసం చేసిన వైసిపి పార్టీకి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు వెలిగొండ గురించి మాట్లాడే నైతిక హక్కు ఏ మాత్రం లేదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధ్వజమెత్తారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులపై తమ ప్రభుత్వ హయంలో జరిగిన నిధుల కేటాయింపుపై బహిరంగంగా చర్చించేందుకు మేము సిద్ధంగా వున్నామని ఇటీవల వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చేసిన సవాల్‌కు డాక్టరు ఏలూరి స్పందిస్తూ, చర్చకు నేను రెడీగా వున్నానని, ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్లేస్ మీరే చెప్పండని ఆయన వైసిపి నేతలకు సవాల్ విసిరారు. తాము అధికారంలోకి వస్తే ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని 2019 ఎన్నికల్లో ప్రజలకు పదేపదే మోసం మాటలు చెప్పి లబ్ది పొందిన వైసిపి గత ఐదు సంవత్సరాల కాలంలో నిధులు కేటాయించకుండా కాలక్షేపం చేసిందని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యే గ్రహించాలని బిజెపి నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ప్రకటన ద్వారా అన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందన





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్కపల్లి, మేకలవారిపల్లి సూరెపల్లి, జగన్నాధపురంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వేసవి విడిదిలో దాహార్తిని తీర్చేవారు లేరా అనే కథనానికి స్పందించిన ఇంచార్జీ ఈపిఓఆర్డీ సుభాకర్ జగన్నాధపురంలో ఎస్సి కాలనిలో కాలిపోయిన మోటారిని వెంటనే మార్చి బోరుకు నీరు వచ్చేల చర్యలు తీసుకున్నారు. సూరెపల్లిలో ఇంటింటికి నీటి కొళాయిలకు నీరు వచ్చేల పంచాయితీ కార్యదర్శి పెన్నిక గోపి, సర్పంచ్ నవ్య నీరు వచ్చేల ఏర్పాటు చర్యలు చేశారు. లక్ష్మక్కపల్లి గ్రామం, మేకలవారి పల్లి గ్రామంలో పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ నీటి సమస్యకు పరిష్కారం చూపారు. గ్రామ ప్రజలు అధికారుల తీరుకు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

### జనసేన నేత మార్కండేయబాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: జనసేన నేత పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు వేమూరు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని జనసేన పార్టీ నేత,జనసేన ప్లీనరీ బాపట్ల ఇన్ చార్జ్ వడ్రాణం మార్కండేయ బాబు బుధవారం తెలియజేశారు.

## సిపిఆర్‌పై పోలీసులకు అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీపీఆర్‌పై డీఎస్పీ టి.సాయి ఈశ్వర్ యశ్వంత్ బుధవారం కృష్ణ చైతన్య కార్డియాక్ సెంటర్ వైద్యనిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పోలీసులకు అవగాహన కల్పించారు. సీపీఆర్ విధానంతో గుండెపోటు, గుండెకు సంబంధించిన వివిధ రకాల సమస్యలతో ప్రాణాపాయ సమయంలో ప్రథమ చికిత్స చేసి ఏ విధంగా మనిషిని రక్షించాలో మొదలగు విషయాలపై అవగాహన కలిగించారు. ఏదైనా ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి స్పృహ కోల్పోయిన పడిపోయిన హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే అటువంటి వ్యక్తికి పునర్జీవం ఏ విధంగా చేయాలనే దానిపై డాక్టర్ కృష్ణ చైతన్య పోలీసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, హనుమంతు నిపాడు ఎస్సై కె.మాధవరావు, పి.సి.పల్లి ఎస్సై జి.కోటయ్య, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకోవాలి: ఏవో



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డి, హనుమంతునిపాడు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది, రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి కెవి రమణ మాట్లాడుతూ పట్టాభూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ నమోదు కార్యక్రమంలో పాల్గొని నమోదు చేయించుకోవాల్సిందిగా తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే పథకాలు అయిన పీఎంకిసాన్, క్రాప్ ఇన్సూరెన్స్, రైతు భరోసా, రాయితీపై విత్తనాలు, ఎరువులు మొదలైన పథకాలు పొందడానికి ఈ విశిష్ట సంఖ్య అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి అంజలి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుమ, రైతులు పాల్గొన్నారు.

## మద్దిపాడు ఏఎంసి చైర్మన్ రేసులో మన్నం ప్రసాద్?



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకులు, పార్టీకి ఎనలేని కృషి చేస్తున్న చీమకుర్తి పట్టణానికి చెందిన 'మన్నం ప్రసాద్' కు మద్దిపాడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించనున్నట్లు కార్యకర్తల్లో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నామినేటెడ్ పదవులు త్వరలో భర్తీ చేస్తున్న నేపథ్యంలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి మన్నం ప్రసాదు పేరు తెరమీదకు వచ్చింది. మూడు మండలాలకు చెందిన మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ క్రింద మద్దిపాడు మండలం, సంతనూతలపాడు మండలం, చీమకుర్తి మండలం ఉంటాయి. దాదాపు 25 ఏళ్లకు పైగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం 'మన్నంప్రసాదు' కృషి చేస్తున్నారు

## ఘనంగా ఎద్దు నగేష్ మనవరాలి జన్మదిన వేడుకలు



పొదిలి,మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎద్దు నగేష్, సరోజనమ్మ ల తనయుడు ఎద్దు శ్రీను ,విందుల ఏకైక కుమార్తె ఎద్దు మిన్ను ప్రథమ పుట్టినరోజు వేడుకలు మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు బెల్లంకొండ విజయలక్ష్మి, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మువ్వల పార్థసారథి, కల్లం సుబ్బారెడ్డి,, బంధువులు కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారి మిన్ను జన్మదిన కేకును కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా నిండు మనసుతో ఆకాంక్షించారు.

## దాసళ్ళపల్లిలో జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్ళపల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనులు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులేస్తూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గట్లా కృష్ణారెడ్డి, సర్పంచ్ ఇన్చార్జి యాల్లవుల రమణయ్య, కన్వీనర్ కుందూరు శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి ఛీకటి వెంకట సుబ్బయ్య, బొజ్జాయేసు జయరావు, సదా ఇశ్రాయేలు, ఏసురాజు, బీసీ నాయకులు పగ్గాల మల్లిఖార్జున, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కుందూరు తిరుపతిరెడ్డి, గట్ల వెంకట నారాయణరెడ్డి, గట్ల వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పెద్దలు అందరూ పాల్గొని మాగ్రామనికి నీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డికి, ఎన్‌టిఆర్‌కి కృజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ ఆకస్మిక తనిఖీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని రామాయపట్నం, చాకిచర్ల, పెద్ద పట్టపుపాలెం, రెడ్డిపాలెం, వీరేపల్లి అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ టి అరుణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసీసీఈ డే కార్యక్రమంలో భాగంగా లోప పోషణ గల పిల్లలను గుర్తించి వారికి ఎత్తు, బరువులు తీయడం, ఆ పిల్లల తల్లులకు ఆరోగ్యం, పరిశుభ్రత, పిల్లల పెరుగుదల గురించి అవగాహన కల్పించారు. లోప పోషణ గల పిల్లలు ఎలాంటి ఆహారం ఎలాంటి వ్యాయామం చేయాలో తెలిపారు. సిడిపిఓ మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసు కోవడం వల్ల రక్తహీనత బారిన పడకుండా పిల్లలు ఎదు గుదల ఉంటుందని, పౌష్టికాహారం వల్ల పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారని, పరిసరాల పరిశుభ్రత గురించి వివ రించారు. అంగన్వాడి సెంటర్లలో జరిగే సామూహిక వేడుకల గురించి వివరించారు. పిల్లలు తినే భోజనాన్ని ఆమె పరిశీలించారు. గర్భవతి ఆహ్వానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎ.విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# వెలుగు యానిమేటర్స్‌ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలుగు యానిమేటర్ సీఓఏ సమస్యలు వెంటనే పరిష్కరించాలని బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో యూనియన్ సమావేశం మాచర్ల వెంకట నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పుడల్లా ఈవోఎలు మారుతున్నారని అలాంటి మార్పులు చేర్పులు మంచి పద్ధతి కాదని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, కాల పరమతి సర్క్యులర్ రద్దు చేయాలని, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 15 సంఘాల్లోపు ఉన్న ఈఓఎల్కి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పై సమస్యల మీద దృష్టి పెట్టి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎడ్ల అరుణ (అలేఖ్య), ప్రధాన కార్యదర్శిబి రాయల నాగేశ్వరి, ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, కోశాధికారి, మాచర్ల వెంకట నాగలక్ష్మి, సహాయ కార్యదర్శి కే.సునీత, కమిటీ సభ్యులు బి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యం



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న నాటు సారా నిర్మూలనే నవోదయ 2.0 లక్ష్యమని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు జనార్ధన రావు, విజయలు అన్నారు. బుధవారం నాటుసారా నిర్మూలనా నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామ్ నగర్ లో నాటు సారా నివారణపై ఆ ప్రాంత వాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవోదయం 2.0 ను అనుసరించి నాటుసారా ఉత్పత్తిలో ఏ క్యాటగిరి గ్రామాలు అయిన రామ్ నగర్, ఆదినారాయణపురం గ్రామముల నందు గ్రామ సభ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, రామ్ నగర్ స్థానిక నాయకులు మల్లి రామకృష్ణ పలువురు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల టూ టౌన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహమ్మద్ మొయిన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దోప్పలపూడి యెహోషువ, బల్లాని పవన్ కుమార్, నీరు కంటి సురేష్ అనే ముగ్గురు వ్యక్తులు బూర్లవరపాలెం పంచాయతి బండారు నాగేశ్వరావు కాలనీ సమీపంలో బ్యాగులతో అనుమానస్పదంగా తిరుగుతూ ఉన్నారు. ఈ క్రమంలో రాబడిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకోగానే బ్యాగును స్కూటీని వదిలి పరారయ్యారు. దీంతో పోలీసులు ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి మూడు కేజీల 900 గ్రాముల గంజాయి తో పాటు మూడు సెల్ ఫోన్లు, 2000 నగదు, స్కూటీని స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. గంజాయి క్రయవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ మహమ్మద్ మొయిన్ హెచ్చరించారు. సమావేశంలో సిఐ నాగభూషణం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నేడు చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

చీమకుర్తి,మేజర్‌న్యూస్ : చీమకుర్తి మండలం బక్కిరెడ్డిపాలెం యానాదులుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి న్యాయం చేయాలనీ మరియు యానాదులపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేసి న్యాయం చేయాలనీ కోరుతూ చీమకుర్తిమండలం ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో 6వ తేది గురువారం ఉదయం 09:30 గంటలకు చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయం ఆవరణం లో ధర్నా కార్యక్రమం జరుగుతుందని బక్కిరెడ్డిపాలెం యానాదుల ఐక్య పోరాట సమితి ఒక ప్రకటనలో తెలిపింది. మానవతా వాదులు బాధితులుకు అండగా నిలిచి కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



## మహిళా కబడ్డీ పోటీలలో రైజ్ విద్యార్థినుల సత్తా

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వారు బెక్టాగన్ - 2025లో కల్చరల్, క్రీడలు నిర్వహించారు. అందులో భాగంగా జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించగా సుమారుగా 12 టీంలు పాల్గొన్నాయి. అందులో రైజ్ కృష్ణ సాయి గ్రూప్‌కు చెందిన కబడ్డీ టీం విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాలల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలియచేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు మాట్లడుతూ కబడ్డీ క్రీడలలో విద్యార్థినులు ప్రతిభకనబర్చి ప్రథమస్థానంలో ఉండటం హర్షదాయకమన్నారు. 12 సభ్యులతో కూడిన కబడ్డీ టీం మహిళా కబడ్డీ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచినందుకు వారిని రైజ్‌రాగచీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు, గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఫీజికల్ డైరెక్టర్స్ హిమచంద్రబాబు, సుబ్బారావు అభినందించారు.

## రెవెన్యూ, అటవీ భూముల పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ తుమ్మకుంట గ్రామరెవెన్యూ పరిధిలోని రెవెన్యూ, అటవీభూముల గుర్తింపుకు సంభందించి బుధవారం తహశీల్దార్ డి.మంజునాథ రెడ్డి రెవెన్యూ అటవీసిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మకుంట రెవెన్యూ పరిధిలో రెవెన్యూ భూములను కంప్యూటరీకరణ లేకుండా పెండింగులో పెట్టినట్లు ఇటీవల భూసమస్యలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని అదేవిధంగా అటవీశాఖ రెవెన్యూశాఖ సంయుక్తంగా సర్వేనిర్వహించి నివేదించాలని సూచించగా సంయుక్తసర్వే నిర్వహించి హద్దులు గుర్తింపు పరిశీలించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు గురుప్రసాద్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్లోకి టొయోటా కిర్లోస్కర్ మోటర్ లెజెండర్ కారు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సరికొత్త మాన్యువల్ ట్రాన్స్ మిషన్ గ్రేడ్లో లెజెండర్ కారును టొయోటా కిర్లోస్కర్ మోటర్ మార్కెటికి పరిచయం చేసింది. సరికొత్త ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న కారును కస్టర్లకు అందుబాటులోకి తీసుకొచ్చారు. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది, టొయోటా అధునాతన టెక్నాలజీ డ్రైవర్లకు విభిన్న ఆఫ్-రోడ్ ఎస్కేప్లకు ఆదర్శవంతమైన సహచరుడిగా చేస్తుంది. సేల్స్-సర్వీస్ - యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ మా విలువైన కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న డిమాండ్లు, ప్రాధాన్యతలకు ప్రతిస్పందనగా ప్రత్యేకంగా రూపొందించబడిన టొయోటా లెజెండర్ కొత్త గ్రేడ్ను ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. కస్టమర్లు తమ సమీప టొయోటా డీలర్షిప్ను సందర్శించవచ్చు. సంపూర్ణ నియంత్రణ కోసం 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్తో లభిస్తుంది. సొగసైన పియానో-బ్లాక్ గ్రిల్ సిగ్నేచర్ ఎడి లైటింగ్ను కలిగి ఉన్న అద్భుతమైన కాటమరాన్-ప్రేరేపిత డిజైన్, ఎక్స్ షోరూమ్లో ధర రూ. 46,36,000లో లభిస్తుంది.






# ఘనంగా దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

**కొండేపి నియోజకవర్గం, ఒంగోలులో పార్టీ శ్రేణులు మధ్య బర్తడే సంబరాలు**

**వల్లూరమ్మ గుడిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు**

**సత్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ ప్రముఖులు, నేతలు**

టంగుటూరు, ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజక వర్గమైన కుప్పంతో పాటే కొండేపి నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన టంగుటూరులోని కొండేపి రోడ్డులో మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ అధ్యక్షతన దామచర్ల సత్య 42వ, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ టిడిపి స్థాపించి 43 సంవత్సరాలు కాగా ఇప్పుడు తనకు 42వ సంవత్సరం అని తెలిపారు. టిడిపి పార్టీ అభివృద్ధికి తన తాత మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు కుటుంబం నిలిచిందని తెలిపారు. తాత ఆంజనేయులు స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చానని తన తాత ఆశయాలు జీవితాంతం కొనసాగిస్తానని తెలిపారు. తాను చిన్ననాటి నుండి టిడిపి పచ్చ జెండా నీడలో పెరిగానని అందువలననే టిడిపిని ప్రాణప్రదంగా చూస్తానని తెలిపారు. తాను ఎల్లప్పుడూ పార్టీ అధికారుల ఉన్న లేకపోయినా జన్మదిన వేడుకలు జరుపుకుంటూనే ఉన్నానని తెలిపారు. కొండపి నియోజకవర్గం ప్రజలకు ఇప్పుడు ఎప్పుడూ మీ వాడినని, మీ అందరి వాడినని, మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. బీసీ కులాలకు ఎక్కువ రుణ సౌకర్యం



కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోని కొండేపి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉందని మొద టి పది నియోజకవర్గాల వర్గాలలో కొండేపి మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. టంగుటూరులో ఘనంగా తనకు జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని దామచర్ల సత్య తెలిపారు. ఈ సందర్భంగా సభాధ్య క్షులు కామని విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సత్య ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత మైన మారి టైం కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టారని తెలిపారు. భవిష్యత్తు దినాలలో దామచర్ల సత్య మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు,



అధికారులు, కార్యకర్తలు దామచర్ల సత్యము శాలువాగప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దామచర్ల సత్య చేతుల మీదుగా బర్తే కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం టంగుటూరు అంగాల పరమేశ్వరి దేవి ఆలయంలో దామచర్ల సత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు గౌతం దామచర్ల సత్యము సాధారణంగా ఆహ్వానించి అనంతరం దామచర్ల సత్యను ఘనంగా సన్మానించారు. తొలుత దామచర్ల సత్య కుటుంబం వల్లూరులోని వల్లూరమ్మ దేవస్థానంలో వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహణ అధికారి రమేష్ బాబు దేవాలయ సాంప్రదాయ ప్రకారం సత్యకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తూర్పునాయుడు పాలెంలోని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, దివంగత రాష్ట్ర మంత్రి దామచర్ల ఆంజనేయులు పలు విగ్రహాలకు దామచర్ల సత్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం భారీ ర్యాలీతో టంగుటూరుకి బయలుదేరి వచ్చారు. ఒంగోలులో కూడా సత్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ధర్నాసి బ్రహ్మానందం, రామా గోపి, బొజ్జ శ్రీను, తోకల భారతి, పద్మ, కామని వెంకట్రావు, బీఈడీ కృష్ణయ్య, కసు కుర్తి భాస్కర్, టంగుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు కామని నాగ శ్రీను, జమ్ములపాలెం వెంకట్రావు, కోటపాటి వెంకటేశ్వర్లు, మండలంలోని ప్రముఖ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధార్ అనుసంధానంలో బాపట్ల రెండో స్థానం: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ బాపట్ల జిల్లాలో సమర్థంగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. 2011 జన గణన ఆధారంగా జిల్లాలో 17,06,858 మంది జనాభా ఉండగా, ఆధార్ కార్డులు పొందిన వారు 19, 68, 074 మంది ఉన్నారన్నారు. పుట్టిన తేది ధ్రువీకరణ పత్రాలు లేనివి 29,022 పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆధార్ కార్డుల నమోదులో బాపట్ల జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. బాపట్లకు 23 ఆధార్ కేంద్రాలు నూతనంగా మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెంటనే అమల్లోకి వస్తాయన్నారు. ఐదేళ్లు దాటిన చిన్నారులు, 15 సంవత్సరాలు దాటిన యువత విధిగా ఆధార్ కార్డుల నవీకరణ చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 58,260 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఆధార్ నవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సమీపంలోని సచివాలయాలకు వెళ్లి చిన్నారుల ఆధార్ కార్డుల నవీకరణ చేపించాలన్నారు. 15 ఏళ్లు దాటిన యువతీ, యువకులు జిల్లాలో 91525 మంది ఉన్నారన్నారు. వీరందరికీ ఆయా కళాశాలలోనే ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నవీకరణ ప్రక్రియపై



ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. తప్పనిసరిగా ఆధార్ నవీకరణ చేపించుకోవాల్సిన వారు జిల్లాలో 1,49,785 మంది ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.ఆధార్ నవీకరణ ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. సచివాలయాలలోని సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలన్నారు. ఆధార్ నమోదు కొరకు పుట్టిన తేది ధ్రువీకరణ పత్రాలు నకిలీవి వస్తున్నాయని, వాటిని తక్షణమే నియంత్రించాలన్నారు. అలాగే ఎస్ ఎస్ సి మార్కుల ఆధారంగా పుట్టిన తేది మార్పు కోరుతూ ఒకే వ్యక్తి రెండు ధ్రువీకరణ పత్రాలతో నమోదు చేయించుకుంటున్న విషయాలపై ఆయన చర్చించారు. నివాస ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్ లోనే జారీ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఇప్పించాలని నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయని తెలిపారు. ఎస్టీలకు ఆధార్ నమోదు కాగా కార్డులు రాకపోవడంపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో 162 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. అన్నింటిలో ఆధార్ నమోదు కిట్లు ఉన్నాయన్నారు. 74 కేంద్రాలు సచివాలయాల పరిధిలోనే ఉండగా, 12 బ్యాంకుల పరిధిలో, సి ఎస్ సి పరిధిలో మరో 12, తపాల శాఖలో 3, బిఎస్ఎన్ఎల్ పరిధిలో 3, మిగిలినవి వైద్యశాఖ అనుబంధంగా పనిచేస్తున్నాయని వివరించారు. గడిచిన 30 రోజులలో జిల్లా పరిధిలో 34,265 ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. వేమూరు, చుండూరు, యద్దనపూడి మండలాలలో నిర్వహించే ఆధార్ కేంద్రాలలో సిబ్బందిని నియమించాలని కలెక్టర్ చెప్పారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉదయ్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ కె దామోదర్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇంచార్జ్ విజయలక్ష్మి, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ బాబు, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాన హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు


ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య నగర్ లో కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేటికీ సమాన హక్కులు పొందలేకపోతున్నా రని, సమాన హక్కుల సాధనకు సమైక్యంగా ఉద్యమాలు చేయడం ద్వారానే వాటిని సాధించుకో గలరని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచినా మహిళలు వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారి అసిఫా, ఉన్నావ్, ఆత్రాస్, బిల్ కిస్ బాను, మణిపూర్లో మహిళలపై జరిగిన దారుణ ఘటనలు న్యాయం కోసం వారు ఏళ్ల తరబడి పోరాడాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నాయని అన్నారు. ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చినపుడు మహిళలకు ఉచిత బస్సు, నెలకి 1500 వంటి హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక వాటి అమలు గురించి పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నాయకురాలు డి. మధురవాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కే. రాజేశ్వరి ఎస్. అనిత, డి. తిరుపతమ్మ ,పి. సామ్రాజ్యం, పి. పద్మ, పి. సంతానం, పి.నాగమ్మ, ఏ .అనిత కుమారి, సిహెచ్.నరసమ్మ , స్తానిక మహిళలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆడిటోరియం, స్టడీ సర్కిల్ నిర్మించాలి

## ఏపి సాంఘిక సంక్షేమ శాఖ పిఎన్ నాయక్‌కి బిళ్లా చెన్నయ్య వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని నెల్లూరు బస్టాండ్ వద్ద అంబేద్కర్ ఆడిటోరియం, స్టడీ సర్కిల్ నిర్మాణానికి చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ఏపి గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మల్లికార్జున్ నాయక్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళ చెన్నయ్య విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ రిలీఫ్ ఫండ్ గురించి జిల్లాకు పేరుకుపోయిన పాత బకాయిలన్నీ త్వరగా విడుదల చేయాలని కోరారు. రిలీఫ్ ఫండ్ బకాయిలను పాత పద్ధతిలో మండల రెవెన్యూ అధికారులు వారిచే ట్రెజరర్ ద్వారా ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని సెక్రటరీకి విన్నవించారు. లేవనెత్తిన సమస్యలపై పిసి సానుకూలంగా స్పందించారు.



## రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పాపాయిపాలెం, కొత్తపేట 1 సచివాలయ పరిధిలో గల రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులకు 50శాతం సబ్సిడీతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి రైతుకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను ఇవ్వటం కొరకు విధి విధానాలను జారీ చేయడం జరిగింది. ప్రతి రైతు ట్రాక్టర్ వస్తువులు, పురుగుమందుల వస్తువులు కావలసిన వాళ్లు వారి ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్, ట్రాక్టర్ ఆర్‌సి బుక్ తీసుకొని రైతు సేవా కేంద్రం నందు గల అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా 'మేకనైజేషన్ యాప్' నందు అప్లోడ్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ వినయ్, ఏఈఓ గోపి, రైతు సోదరులు పాల్గొన్నారు.

## యాజలి దుండివారిపాలెంలలో పొలం పిలుస్తోంది



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో పోలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ రబీ పంట నమోదుకు సంబంధించిన ముసాయిదా జాబితా సామాజిక తనిఖీ కొరకు రైతు సేవా కేంద్రాలలో రేపటినుంచి ఉంచుతున్నారని, రైతులు ఈ జాబితాను పరిశీలించి, సవరణలు ఏమైనా ఉంటే ఈ నెల 17వ తారీఖు లోపల గ్రామ వ్యవసాయ సహాయకులును సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా రైతు గుర్తింపు సంఖ్య పొందాలని సొంత భూమి కలిగిన రైతులు ఈ నెలాఖరు లోపల రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అర్హత కలిగిన చిన్న మరియు సన్నకారు రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం వ్యవసాయ పరికరాలను ఈ నెలలో అందిస్తుందని, దీనికొరకు రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోగలరని కోరారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత, గోపి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## అయినముక్కల, తిమ్మాపురం గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయినముక్కల, తిమ్మాపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, వ్యవసాయ యంత్రికరణ, రైతు విశిష్ఠ నమోదు సంఖ్య, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే గ్రామాలలో సాగు చేసిన మిరప, మొక్కజొన్న పంటలను సందర్శించి రైతులకు పలు సస్య రక్షణ చెర్యలు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, పీహెచ్‌ఏ సుస్మిత వి.ఏ.ఏ శివ నాయక్, ఏపీ సీఎన్‌ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# మండలంలో పడకేసిన పారిశుద్ధ్యం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అత్యంత పరిశుభ్ర దేశం తీర్చి దిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా నిలపాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్' కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు తగిన శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్లు ఒక పక్క సూచిస్తున్న మరోపక్క తర్లుపాడు మండలంలో యామరుస్తున్నారు. విషయానికి వస్తే తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు, మీర్జాపేట, తాడివారిపల్లి, తర్లుపాడు, మంగళకుంట, నాతనంపల్లి గ్రామాలలో పారిశుద్యం తాండవిస్తుంది ఎక్కడ చుసిన డ్రైనేజి పూడి మురుగు పోలేని దుస్థితి నెలకొన్నది. అధికారుల పర్యవేక్షణ లోపం అనేదానికి నిదర్శనంగా కనిపిస్తుంది. మండలంలోని మంగళకుంట గ్రామంలో సీసీ రోడ్డుపై మురుగు నీరు నిలబడి అద్వానంగా ఉందని రాకపోకలకు ఇబ్బందిగా ఉందని బురదలోనే నడవాల్సిన దుస్థితి నెలకొన్నదని, మంగళకుంట మరో వీధిలో కాలువ పూడి మురుగు నీరు రోడ్డుపై అడ్డంగా పారుతూ



దర్శనం ఇస్తూ దుర్గందం వెదజల్లుతుంది. తుమ్మలచెరువు గ్రామంలో ప్రధాన దారిలో గల రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద గల మూలమలుపు లో పచ్చగా పాచిని తలపిస్తూ మురుగు నీరు పోకుండా కంపు కొడుతూ ఈగలు, వివిధ రకాల కిటకాలు కనపడుతున్న పంచాయితీ అధికారులు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొన్నది, తుమ్మలచెరువు ఆరోగ్య కేంద్రం వద్ద చెట్లను తలపిస్తూ విష సర్పాలు తిరిగే ప్రమాదం ఉంది కాలువ వెంబడి చెట్లను తలపిస్తున్న తొలగించేనాదుడే కరువైయారు. తుమ్మలచెరువు పాఠశాలకు వెళ్లే ప్రధాన దారిలో కంపు కొడుతూ కాలువ బూడిపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న వాటిపై విద్యార్థులు నడవాల్సిన పరిస్థితి నెలకొన్నది అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా చెత్త చెదారాలతో దర్శనం ఇస్తుందదండంతో అధికారుల నిర్లక్ష్యం కు నిదర్శనంగా నిలుస్తుంది తాడివారిపల్లిలో అంగన్వాడీ స్కూల్ వద్ద పైప్ లీకు అయ్యి బురదను తలపిస్తుంది, నాతనాంపల్లి గ్రామంలో సీసీ రోడ్డుకు ఇరువైపులాపిచ్చి చెట్లు పెరిగి ఉన్న తొలగించే వారే కరువైయారు ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి తర్లుపాడు మండలంలో పారిశుద్యంపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నేటి బాల బాలికలే రేపటి భావిభారత పౌరులు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు, తమ ఆశీస్సులు అందజేస్తూ పరీక్షలలో ఒత్తిడి లేకుండా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని ఆశిస్తూ, సుమారు 3200 విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు జామెంట్రీ బాక్స్ పెన్ను, పరీక్షకు సంబంధించిన మెటీరియల్స్ అందజేశారు.మూడు లక్షల 20 వేల రూపాయలతో విద్యార్థులకు ఈ కిట్లు అందజేయడం జరిగిందని రెండు రాష్ట్రాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆహ్లాదకర వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జీవితంలో ఉన్నత స్థానంలోకి ఎదగాలని, పై స్థాయిలోకి వెళ్ళిన తర్వాత మీరు కూడా మీకు తోచిన సాయం విద్యార్థులకు అందజేయాలని కోరారు. మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపాలెం లో సుమారు 75 మంది విద్యార్థినీ విద్యార్థులకు క్షత్రియ




యూత్ ఫెడరేషన్ వారు విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించారు. పై కార్యక్రమంలో ఖాజీపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, శారదా దేవి టీచర్, ఇంగ్లీష్ టీచర్, ఫిజికల్ డైరెక్టర్, దండు శివరామరాజు, గోకరాజు వర్మ రాజు, దండు శ్రీనివాస్ రాజు, మద్దాల డేవిడ్ ఉన్నత పాఠశాల చైర్మన్ పాల్గొనడం జరిగింది.

## పంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు, నల్లమడుగుల గ్రామాల్లో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్,సిబ్బంది నూగు, బొబ్బర, పెసర పంటలు పరిశీలించి తెగుళ్ల నివారణకు పంటల అధికదిగుబడికి పలుసూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశమై ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అదేవిధంగా రైతులకు సులభతరంగా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు మంజూరుకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలని అదేవిధంగా పంటల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ వ్యవసాయ పథకాలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు వేసిన పంటలకు ఈపంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఏఇఒ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది హరీష్, విజయ్, రైతులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: అక్షయ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో జరు గుతున్న ఆకలితో ఉన్న వారికి ఆకలి తీరుద్దాం కార్యక్రమంలో భాగంగా బుధ వారం కరణం ప్రసాద్ పుట్టినరోజు సంద ర్భంగా అన్నదానం చెయ్యటం జరిగింది. నిరాశ్రయులకు అక్షయ హెల్పింగ్ హ్యాండ్స్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహి ంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సభ్యులు అనంతరం అనాథలకు, యా చకులకు, రిక్షా కార్మికులకు అన్న వితర ణ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షయ



హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజర్ కామిశెట్టి సాయిబాబు, యం.సురేష్ , రమేష్ , శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న మద్యం దుకాణాల లాటరీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ కారణంగా కల్లుగీత కులస్తుల మద్యం దుకా ణాల లాటరీ విధానం నిలుపుదల చేశారు. ఎన్నికల కోడ్ మంగళవారం ముగియడంతో ఈనెల 10న నిర్వహించును న్నట్లు బాపట్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి దేవ దత్తో ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జిల్లా కలెక్టరేట్ కార్యా లయం ప్రజా సమస్య పరిష్కార వేదిక సమావేశ మందిరము నందు డ్రా తీయబడునని దరఖాస్తుదారులందరూ హాజరు కావాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న ఈ ఫోన్ నెంబర్‌కు 900 0393199 ఫోన్ చేసి సమాచారం తెలుసుకో వాలని కోరారు.